# సరైన ప్రేమ పొందడానికి ఎన్నోసార్లు విఫలమయ్యా..



గబ్బర్ సింగ్, రేసు గుర్రం తదితర తెలుగు చిత్రాల్లో నటించిన హీరోయిన్ శ్రుతిహాసన్ తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను పంచుకున్నారు. తల్లిదండ్రుల విడాకులు, కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న అవమానాలతోపాటు రిలేషన్‌పిప్ గురించీ మాట్లాడారు. తన గత ప్రేమ కథలను బహిర్గతం చేశారు. సరైన ప్రేమను పొందడంలో తాను ఎన్నోసార్లు విఫలమయ్యానని చెప్పారు. ‘‘జీవితంలో ఇలాంటి పని ఎందుకు చేశానా.. అని బాధపడిన సందర్భాలు పెద్దగా ఏమీ లేవు. కానీ, నాకెంతో ఇష్టమైన వారిని కొన్నిసార్లు బాధపెట్టాను. అనుకోకుండా అది జరిగినప్పటికీ.. అలా చేయకుండా ఉండాల్సిందనే భావన ఎప్పటికీ ఉంటుంది. జీవితాంతం వారికి క్షమాపణలు చెబుతూనే ఉంటా. జీవితంలో ప్రతి ఒక్కరికీ ఒక విఫల ప్రేమగాథ ఉంటుంది. మాజీ భాగస్వామి వల్ల మనం ఎన్నో విషయాలు అర్థం చేసుకుంటాం. నాక్కూడా అలాంటి బ్రేకప్ స్టోరీలు ఉన్నాయి. బ్రేకప్ అయ్యాక దాని గురించి ఎక్కువగా ఆలోచించకుండా ఉంటా. నా లవ్‌స్టోరీలను ఉద్దేశించి చాలామంది మాట్లాడుతుంటారు. ‘ఇతడు ఎన్నో బాయ్‌ఫ్రెండ్?’ అని అడుగుతుంటారు. వాళ్లకు అర్థం కాని విషయం ఏమిటంటే.. వారి దృష్టిలో అది కేవలం నంబర్ మాత్రమే.. కానీ, నాకు అలా కాదు. నేను కోరుకున్న ప్రేమను పొందడంలో అన్నిసార్లు విఫలమవుతున్నానని అర్థం. అది నన్ను బాధ పెడుతుంది. ఎందుకంటే నేనూ మనిషినే కదా’’ అని శ్రుతి హాసన్ చెప్పారు. బ్రేకప్ అయినంత మాత్రాన ఆ వ్యక్తిని తాను తప్పుపట్టనని చెప్పారు. మనిషి మారడం సహజమన్నారు. రిలేషన్‌షిప్‌లో తాను నిజాయతీగా ఉంటానని తెలిపారు.

# చిరు సినిమాలో విలన్ గా కార్తికేయ..?

చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాలో విలన్‌గా యువ హీరో కార్తికేయ నటిస్తున్నాడన్నది టాక్. ‘గాడ్ ఫాదర్’లోనూ చిరు ఇలాంటి ప్రయత్నమే చేశాడు. ఆ సినిమాలో సత్యదేవ్ విలన్‌గా నటించాడు. చిరుకి సత్యదేవ్ పెద్ద అభిమాని. కాబట్టి సత్యదేవ్‌కి ఆ రూపంలో ఓ ఫ్యాన్ బోయ్ మూమెంట్ ఇచ్చారు చిరంజీవి. అనిల్ రావిపూడి సినిమా విషయానికొస్తే.. కార్తికేయ కూడా చిరంజీవికి వీరాభిమానే. ఈ విషయం చాలా సందర్భాల్లో చెప్పాడు. ఓ స్టేజ్‌పై చిరు పాటకు ఆయన ముందే స్టెప్పులు వేసి, ఆయన మరింత దగ్గరయ్యాడు. అందుకే చిరు సినిమాలో కార్తికేయ విలన్ అనేసరికి ఇంట్రస్ట్ క్రియేట్ అయింది. ఈ విషయంలో టీమ్ సైలెంట్‌గా ఉంది. ‘కార్తికేయ చేస్తున్నాడు’ అని ఎక్కడా అనలేదు. ‘చేయట్లేదు’ అని తెలపలేదు. చిత్రబృందమే ఈ విషయాన్ని కావాలని లీక్ చేసిందేమో అని టాక్ నడుస్తోంది. తమ మనసులో మాటని మీడియాకు లీక్ చేసి, ఆ తరవాత వచ్చే రియాక్షన్ చూసి అప్పుడు నిర్ణయం తీసుకోవడం కొన్ని సినిమాలకు జరుగుతూ ఉంటుంది. అలా ఈ ఆప్షన్‌ని బయటకు తీసుకొచ్చారేమోనని టాక్ నడుస్తోంది. మరోవైపు ఈ చిత్ర బృందం కార్తికేయను సంప్రదించలేదని సమాచారం. ఇంతకు ముందు తమిళంలో అజిత్ సినిమాలో కార్తికేయ నటించి మంచి గుర్తింపు పొందారు. ఆ తర్వాత నాని ‘గ్యాంగ్ లీడర్’లోనూ విలన్‌గా నటించారు కార్తికేయ. చిరుతో సినిమాగానీ ఓకే అయితే.. ఇక కార్తికేయ కెరీర్ సెటిలైపోయినట్టే అని టాక్ నడుస్తోంది.





# అదేంటో స్క్రీన్ పైనే చూడాలి..!

కెజిఎఫ్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ శ్రీనిధి శెట్టి. ఇప్పుడు టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో శ్రీనిధి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో శ్రీనిధి మీడియాతో మాట్లాడి పలు విషయాలను షేర్ చేసుకుంది. కెజిఎఫ్, కెజిఎఫ్2, ఇప్పుడు హిట్3 మూడూ సినిమాలూ హింసతో కూడుకున్నవేనని, కానీ తాను మాత్రం చాలా సాఫ్ట్ అని, వయొలెన్స్ ను తాను వద్దనుకున్నా, వయొలెన్స్ తనను వద్దనుకోవడం లేదని, అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని, అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. ఈ సినిమా కథ విన్నప్పుడే యాక్షన్ సినిమా అని అర్థమైందని, అప్పుడే ఈ సినిమాకు ఏ సర్టిఫికేట్ వస్తుందని అర్థమైందని, ఈ విషయంలో నానితో ఏ సర్టిఫికేట్ మూవీ చేయడానికి నీకు 16 ఏళ్లు పట్టింది కానీ నేను నాలుగో సినిమాతోనే ఈ ఫీట్ ను సాధించానని చెప్తుంటానని శ్రీనిధి తెలిపింది. అయితే అందరూ అనుకున్నట్టు ఇది కేవలం యాక్షన్ సినిమా మాత్రమే కాదని శ్రీనిధి ఈ సందర్భంగా క్లారిటీ ఇచ్చింది. హిట్3 లో క్రైమ్, ఇన్వెస్టిగేషన్, డ్రామా, యాక్షన్, లవ్, అన్నీ ఉంటాయని, కాకపోతే యాక్షన్ కొంచెం ఎక్కువగా ఉంటుందని, వయొలెంట్ గా ఉండే అర్జున్ సర్కార్ ను కూల్ చేసే భార్య, ప్రేయసి మృదుల క్యారెక్టర్ లో తాను కనిపిస్తానని, సినిమాలో అర్జున్, మృదుల మాట తప్పించి ఇంకెవరి మాటా వినడని, అందుకే కథలో అవసరమైన ప్రతీ చోటా తన పాత్ర కనిపిస్తుందని, దాంతో పాటూ తన క్యారెక్టర్ కు మరో ఇంట్రెస్టింగ్ యాంగిల్ కూడా ఉందని, అదేంటనేది స్క్రీన్ పైనే చూడాలని శ్రీనిధి తెలిపింది.

# ఈడీ అధికారులకు మహేశ్ బాబు లేఖ

సాయిసూర్య డెవలపర్స్ కేసులో ఇప్పటికే మహేశ్ బాబుకు ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ మేరకు ఈడీ అధికారులకు మహేశ్ బాబు లేఖ రాశారు. తాను ఈ రోజు విచారణకు హాజరు కాలేనంటూ అందులో తెలిపారు. ఈ నెల 28న విచారఖు రావాలంటూ తెలిపారు. తాను రేపు విచారణకు హాజరు కాలేనని మహేశ్ బాబు తాజాగా లేఖ రాశారు. విచారణ కోసం మరో డేట్ ను ఫిక్స్ చేయాలని కోరారు. కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ లోని సాయి సూర్య డెవలపర్ సంస్థలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో రూ.100 కోట్ల అక్రమ లావాదేవీలు జరిగినట్టు అధికారులు గుర్తించారు. ఈ సంస్థ ఒకే ఫ్లాట్ ను పది మందికి అమ్మారని.. అలా కస్టమర్ల దగ్గరి నుంచి రూ.100 కోట్ల దాకా అక్రమంగా వసూలు చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ సంస్థకు మహేశ్ బాబు బ్రాండ్ అంబాసిడర్ గా ఉండి ప్రమోట్ చేశారు. ఇందుకోసం మహేశ్ బాబు రూ.5.9 కోట్లు తీసుకున్నారు. ఇందులో 3.9 కోట్ల రూపాయలను చెక్కు రూపంలో తీసుకొని రెండు కోట్ల రూపాయలను తీసుకున్నారు మహేష్ బాబు. దీంతో మహేశ్ బాబును కూడా విచారణకు రావాలంటూ అధికారులు ఆదేశించారు. మహేశ్ బాబు ప్రమోట్ చేయడంతో వందలాది మంది ఈ సాయిసూర్య డెవలపర్స్ సంస్థలో పెట్టుబడులు పెట్టినట్టు అధికారులు గుర్తించారు. కానీ సంస్థ వ్యవహార శైలిపై అనుమానాలు రావడంతో కొందరు పోలీసులను ఆశ్రయించారు. కానీ అప్పటికే కస్టమర్లు వందల కోట్లు పెట్టుబడులు పెట్టేశారు. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్టు ఈడీ గుర్తించింది. ఇందులో మహేశ్ పాత్ర ఎంత ఉందనేది విచారణలో తేలిపోనుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999